సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో పర్యటిస్తున్న చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, కార్పొరేటర్ జంగం శ్వేత తదితరులు

పెండింగ్ పనులను పరిశీలించిన అధికారులు

సైదాబాద్, అక్టోబర్ 1: సింగరేణికాలనీలో కొనసాగుతున్న బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులను సత్వరమే పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. మంగళవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీలో డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతతో కలిసి పర్యటించి.. స్థానిక అసంపూర్తి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో బాక్స్ డ్రైన్‌లోని సిల్ట్, సీసీ రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయకపోవటంతో కలుగుతున్న ఇబ్బందులను, అభివృద్ధి పనులను వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, డీఈ దేవేందర్, ఏఈ అన్సారీ, ఎస్ఎన్‌డీపీ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాపై తప్పుడు ప్రచారం.. చర్యలు తీసుకోండి

మన్సూరాబాద్, అక్టోబర్ 1: మూసీ పరీవాహక ప్రాంతంలో టి.విఠల్‌రెడ్డి అనే వ్యక్తి 2008లో నిరంజన్‌రెడ్డికి భూమి విక్రయించగా.. సదరు స్థలాన్ని తాను విక్రయించినట్టుగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి మంగళవారం చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా జిన్నారం విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. టి.విఠల్‌రెడ్డి అనే వ్యక్తి 2008లో చైతన్యపురి మూసీ ప్రాంతంలోని భూమిని నిరంజన్ అనే వ్యక్తికి అమ్మడం జరిగిందన్నారు. నిరంజన్ రెడ్డి కొనుగోలు చేసిన ఇంటికి ఈ మధ్య కాలంలో రెవెన్యూ అధికారులు రెడ్ మార్కింగ్ చేశారన్నారు. ఇల్లు కూల్చివేతల గురించి నిరంజన్‌రెడ్డి సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టి.. ఆ భూమిని తనకు టి.విఠల్ రెడ్డి అనే వ్యక్తి అమ్మడం జరిగిందన్నారు. సదరు మాటలను తెలుగు స్క్రైబ్ యూట్యూబ్ చానల్ వక్రీకరిస్తూ.. తాను అమ్మినట్లుగా ప్రసారం చేసిందన్నారు. సదరు భూమి విషయంలో యూట్యూబ్ చానల్ ప్రసారం చేస్తున్న తప్పుడు కథనాలను రేవంత్ అన్న సైన్యం ఫాలో అవుతూ వైరల్ చేస్తున్నారని తెలిపారు. టి.విఠల్‌రెడ్డి అనే వ్యక్తి అమ్మిన భూమితో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. నిరంజన్ అనే వ్యక్తికి తానే అమ్మినట్లుగా సదరు వీడియోను వైరల్ చేయడమే కాకుండా.. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో తాను దిగిన ఫొటోలు చూపుతూ ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ నేత అమ్మాడు.. మేము కొన్నామంటూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సైదాబాద్, అక్టోబర్ 1: చార్మినార్ మండల పరిధిలోని పలువురికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పాతబస్తీలోని ఫంజేషాలోని తన కార్యాయలంలో లబ్ధిదారులకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందించేందుకు కృషి చేయటం జరుగుతుందని, ప్రభుత్వ ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ మండల డిప్యూటీ తాసీల్దార్ మన్సూర్ అలీ, మహ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఅవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పెండ్యాల నాగేశ్ తదితరులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆర్కేపురం, అక్టోబర్ 1: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిత్రలేఅవుట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నాగేశ్ తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, ఈసీజీ, టీఎంటీ, గుండె సంబంధిత పరీక్షలు 200 మందికి నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్యాల నాగేశ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి రోజు వ్యాయామం చేయడంతో పాటు జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. యశోద హాస్పిటల్ నిర్వాహకులు తమ కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, దివాకర్‌రావు, యశోద సిబ్బంది వాసు కిరణ్, శ్రీనివాస్, సందీప్ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నేదునూరు మోడల్ స్కూల్‌లో బతుకమ్మ ఆటలో పాల్గొన్న ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కందుకూరు, అక్టోబర్ 1: పౌష్టికాహారం తీసుకుంటేనే చిన్నారులతో పాటు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని నేదునూరు ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో పోషకాహార మహోత్సవాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని 14స్టాల్స్ ఏర్పాటు చేసి వంటకాలను తయారు చేసుకొని వచ్చి తోటి విద్యార్థులకు విక్రయించారు. తయారు చేసిన వంటకాలలో ఎలాంటి మినరల్స్ ఉన్నాయో చార్ట్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పోషకాహారం ఎంతో అవసరమని వాటి ప్రాముఖ్యతను వివరించారు. మానవ శరీరానికి కావాల్సిన పోషకాలు, వివిధ పదార్థాలతో ఉండే పోషక విలువలు వాటితో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మన శరీరానికి కావాల్సిన పోషకాలతో కూడిన ఆహారం తినాలని సూచించారు. ఎముకలు పటిష్టంగా ఉండాలంటే కాల్షియం అవసరమని తెలిపారు. గుడ్డు, పాలు తీసుకోవడం వల్ల శరీరానికి అధిక పోషకాలు వస్తాయన పేర్కొన్నారు. పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తినాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ..

బతుకమ్మ సంబురాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మలను వివిధ రకాల పూలతో తయారు చేసి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో సంబురాలను జరుపుకొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి నెత్తిపైన బతకమ్మలను పెట్టుకొని సమీపంలోని కుంటలో నిమజ్జనం చేశారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి సీతక్కను వినతిపత్రం ఇస్తున్న రాష్ట్ర ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు అన్నపూర్ణ, శ్రీదేవి తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 1: అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను రాష్ట్ర ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు అన్నపూర్ణ, శ్రీదేవి, జి.గిరిజ, కె.సుజాత మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, ఎన్నికల సమయంలో ప్రకటించిన కనీస వేతనం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను వయస్సుతో నిమిత్తం లేకుండా అనుభవం ప్రకారం పరీక్ష నిర్వహించి భర్తీచేయాలని కోరారు. అదే విధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న సెలవులను అంగన్‌వాడీ కేంద్రాలకు వర్తింపజేయాలని, దసరా పండుగ సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు బతుకమ్మ పండుగ నిర్వహించుకోనేందుకు సర్క్యూలర్ జారీ చేయాలని మంత్రి సీతక్కను కోరామని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Ist ADDL.JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
O.S. NO. 630 OF 2024
BETWEEN:
KOTHA DHASARATHA & OTHERS ...PLAINTIFFS
AND
THE TAHSILDHAR& ALL CONCERNED ...DEFENDANTS
NOTICE
To:
ALL CONCERNED
Please take notice that the above-named plaintiffs filed the above said case for declaration of legal heirs, which is posted on 15.10.2024, for your appearance, therefore you are hereby advised to appear before the above said Hon'ble court on 15.10.2024 at 10.00AM either in person or through an Advocate, failing which the matter will be decided exparte.
(BY ORDER OF THE COURT)
Sd/- **M. SEETHA RAMULU GOUD,** Advocate
Counsel for the Plaintiff
Ph.No. 9398669898

బీసీఏ రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.200 అపరాధ రుసుముతో కలిపి ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించాలని అన్నారు. ఈ నెల 2వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని అన్నారు.

ఐదేండ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షా తేదీల్లో మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూ నివర్సిటీ పరిధిలోని ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాము లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చని అన్నారు.

ఎంఏ ఓరియంటల్.. పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూ నివర్సిటీ పరిధిలోని ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాము లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ 2, 4 సెమిస్టర్ రెగ్యులర్, 1, 2, 3 సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నాగిల్ల శ్రీరాములు, టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్. - చంపాపేట, అక్టోబర్ 1

హయత్‌నగర్ ఆర్టీసీ డిపోలో అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, చిత్రంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

ఆర్టీసీ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించొద్దు

హయత్‌నగర్, అక్టోబర్ 1: రోజురోజుకు రోడ్లపై వాహనాల సంఖ్య పెరుగుతున్నందున ఆర్టీసీ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించరాదని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐలు గట్టుమల్లు, శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మంగళవారం హయత్‌నగర్‌లోని ఆర్టీసీ డిపో-1, డిపో-2ల్లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ భారీ వాహనాలు రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న క్రమంలో ఎదుటి వాహనదారులు తప్పుగా డ్రైవింగ్ చేస్తుంటే వారిని గమనించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపోల మేనేజర్లు విజయ్, శ్రీనివాసరావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

హయత్‌నగర్, అక్టోబర్ 1: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలను కళాశాల సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బృందాలుగా ఏర్పడి తీరొక్క పూలను పేర్చి బతుకమ్మలను తీర్చిదిద్దారు. అనంతరం కళాశాల మైదానంలో బతుకమ్మలను ఒకేచోట ఉంచి చుట్టూరా తిరుగుతూ గీతాలను ఆలపిస్తూ బతుకమ్మలు ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న ప్రభ చేతుల మీదుగా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాషన్ షోలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కిరీటాన్ని దక్కించుకున్న విద్యార్థిని, టీం సభ్యులు

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న విద్యాసంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి

మలక్‌పేట, అక్టోబర్ 1: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని లక్ష్యాన్ని చేరుకోవాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం భాషాశాస్త్ర విభాగాధిపతి సీఎస్.స్వాతి తెలిపారు. నోబుల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం కేకే గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో ఉన్నమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, కామర్స్ విభాగాధిపతి శారద జ్యోత్స్న, అధ్యాపకులు ప్రమోద్, పులకేశి, కార్యనిర్వహణ విభాగం సిబ్బంది వెంకటేశ్, సంధ్య, అరవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సైరాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

మన్సూరాబాద్, అక్టోబర్ 1: సైరాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మన్సూరాబాద్, సాయి నగర్‌కాలనీలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో జాతిపిత మహాత్మగాంధీ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ విజయ్, సైరాస్ సభ్యుడు తేజ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతి

చంపాపేట, అక్టోబర్ 1: డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

కందుకూరు, అక్టోబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం పెదలకు మెరుగైన వైద్యం అందించాలని సమాజ్ వాది పార్టీ మండల అధ్యక్షుడు పొడిపాల్ రమేశ్ కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ద్యారంగుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి నల్లి కృష్ణ, కార్యదర్శి మహేందర్‌గౌడ్, తేరేటి అంజయ్య పాల్గొన్నారు.

వయోధికుల దినోత్సవం

ఆర్కేపురం, అక్టోబర్ 1: సీనియర్ సిటిజన్స్ సలహాలు, సూచనలు నేటి తరం యువతకు ఎంతో అవసరమని పెండ్యాల తిరుపతిరావు అన్నారు. మంగళవారం ప్రపంచ వయోధికుల దినోత్సవం చిత్రాలేఅవుట్ కాలనీ అసోసియేషన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కందుకూరు, అక్టోబర్ 1: పేద విద్యార్థులను ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు యూత్ ఫర్ సేవా వలంటీర్ మొగిల్ల శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్‌తో పాటు మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదవుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఎలిమినేటి ప్రవీణ్ గౌడ్, అభిలాశ్, వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనిచేసిన వారికే పదవులు

ఆర్కేపురం, అక్టోబర్ 1: కష్టకాలంలో పార్టీకి అండగా నిలుస్తున్న సీనియర్ కార్యకర్తలకు వివిధ నామినేట్ పదవుల్లో నియామకం చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అర్కర్ వేణుగోపాలరావు తెలిపారు. బ్రాహ్మణ సంఘాల నాయకులు, తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ మురుకుంట రాజేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం, వక్కలంక శ్రీనివాస్‌రావు, పాపయ్య శర్మ, ఉప్పాల అనిల్‌శర్మ, షణ్ముఖ శ్రీనివాస్, బ్రహ్మరుషి, వెంకటేశ్ మంగళవారం వేణుగోపాలరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

విద్యార్థినులతో మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, అధ్యాపక బృందం

యువజనోత్సవాల్లో సత్తాచాటిన మలక్‌పేట విద్యార్థినులు

సైదాబాద్, అక్టోబర్ 1: హైదరాబాద్ జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సైన్ మేళా-2024లో మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినులు తమ సత్తాను చాటారు. కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనూప్రియ, కత్తుల శృతి పెయింటింగ్, జానపద గీతం విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో గెలిచి బహుమతులను, ప్రశంసా పత్రాలను కైవసం చేసుకున్నారు. అదే విధంగా జానపద నృత్య ప్రదర్శన, కథా రచన విభాగాలలో శృతి, ఎండీ తమన్నా ద్వితీయ స్థానం సాధించి బహుమతులను, ప్రశంసా పత్రాలను సాధించారు. జిల్లాస్థాయి పోటీల్లో కళాశాల విద్యార్థినులు చక్కని ప్రతిభ కనబర్చిన విజయం సాధించి బహుమతులను సాధించటంతో మంగళవారం మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించి, సత్కరించి వారి ప్రతిభను ప్రశంసించారు.

క్రీడల్లో పులిమామిడి విద్యార్థులు ప్రతిభ

కందుకూరు, అక్టోబర్ 1: పులిమామిడి ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబర్చారు. మహేశ్వరం జోనల్ లెవల్ క్రీడల్లో అండర్-14 బాలికల విభాగంలో ఖోఖోలో ప్రథమ, అండర్-17న్‌లో బాలుర జట్టు వాలీబాల్ క్రీడల్లో ప్రథమ బహుమతిని సాధించారు. కార్యక్రమంలో పీఈటీ స్వామి, హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బుచ్చయ్య గుప్తా, రామలు, జయంతి, శ్రీవిద్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఎన్నిక

హయత్‌నగర్, అక్టోబర్ 1: ఎల్బీనగర్ నియోజకవర్గం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం నూతన అధ్యక్షుడు వెంకటేశంగౌడ్ తెలిపారు. నూతన సంఘం సెక్రటరీగా నామాల మధు, కోశాధికారిగా నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర ఫౌండర్ వెంకటరెడ్డి, రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సెక్రటరీ నక్క సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం నూతన కమిటీ

హయత్‌నగర్, అక్టోబర్ 1: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి వారి నివాసంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షురాలిగా మోతె పూలమ్మ, ఉపాధ్యక్షురాలిగా బండారి మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శినిగా గాలిబీటి రమణి, సంయుక్త కార్యదర్శినిగా విజయ నిర్మల, కన్నె కాంతమ్మ, కోశాధికారినిగా కొంటెం ఇందిరమ్మ, కార్యనిర్వాహక సభ్యురాల్లుగా కొండూరి సత్యశ్రీ, హేమాద్రి బొట్ల సుబ్బలక్ష్మితోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

PUBLIC NOTICE
It is hereby informed to the general public that my client Mrs.SINDHU PRIYA VELPULA, W/o.Mr. NAGA KOUSHIK BADDULA, R/o KHAMMAM prepared to purchase and enter into registration of sale deed by paying total sale consideration to M/s MAYTRI CONSTRUCTIONS represented by Managing Partner V.PRAVEEN REDDY, S/o.V.Janardhan Reddy, R/o.Torror Village, Ranga Reddy District in respect of Plot No.35, admeasuring 167 sq.yards in MAYTRI KUTEER in Sy.No.381/p, 382, 383, HMDA L.P.No. 000059/ LO/PLG/ HMDA/2020 Dated 1st April 2022 in Maheshwaram Revenue Village and Gram Panchayat, Maheshwaram Revenue Mandal, Rangareddy District, Sub Register SRO Maheshwaram, Ranga reddy dist. Telangana and bounded on West: 30 ft Wide Road, North: Plot No.36, South: Plot No.34 and East : Plot No.1. Hence, the general public are hereby invited to submit their objections, if any, in the below mentioned address within 10 days from the date of this publication.
Date: 02.10.2024 Place:Hyderabad
M/s. C.M.SRIDHAR
Associates and Advocates
Off: H.No. 2-2-1109/BK/MIG/93, 4th Floor, Nandanavanam, Bagh Amberpet, Hyderabad.
Cell No. 9652123484

CAUTION NOTICE
It is hereby informed to the public in general that my clinet's **1. Sri. Parne Karthik Reddy, S/o. Late Devendar Reddy, aged about 33 years, Occ : Business, R/o. H.No.7-39, Road No.1, Sai Nagar Colony, Pedda Amberpet, Hayath nagar Mandal, Rangareddy District. and 2. Sri. Magidela Madhusudhan Reddy, S/o. Muthyam Reddy, Aged about 44 years, Occ : Business, R/o. H.No.16-11-685/686, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad,** are intending to purchese all that the piece and parcel of the Agricultural land admeasuring to an extent of Ac.01.0375 Gts in survey No. 252/A/2 situated at Kothur Village Kandukur Mandal, Ranga reddy District, Telngana from **Smt. Farzana Begum, W/o. Mohd Abdul Moyeed**, and also all that the piece abd parcel of the agriclutural land, admeasuring to an extent of Ac.01.0375 Gts.in Survey No.252/A/1, situated at Kothu Village, Kandukur Mandal Ranga Reddy District, Telangan from **Sri. Mohs Abdul Moyeed, S/o. Abdul Rasheed both are R/o. H.No.22-2-217, Dabeerpura Charminar, Hyderabad.